మృతుని కుటుంబానికి యుటిఎఫ్ సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నరసరావుపేట హైస్కూల్లో సోషల్ ఉపాధ్యాయుడు చింతపల్లి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి యూటిఎఫ్ తరపున ఆదివారం రూ.3 లక్షల సాయం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బివి.రాఘవులు, జి.ప్రభాకర్ వర్మ, జి.చిట్టిబాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు టి.అన్నారం, ప్రధాన కార్యదర్శి గోవిందరావు, కోనసీమ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్ర కుమార్ తదితరులు కలిసి కుటుంబ సభ్యులకు యుటిఎఫ్ సంక్షేమ సంఘం నుంచి మంజూరు చేసి చెక్కు అందజేశారు. 60 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

రూ.3 లక్షలచెక్కుఅందజేస్తున్న ఉపాధ్యాయులు

తగ్గుతున్న సాగు విస్తీర్ణం

- అక్రమ ఆక్వా చెరువులే ప్రధాన కారణం
- సముద్ర మొగలు మూసుకుపోవడంతో ముంపు నీరు దిగక వేలాది ఎకరాల్లో వాటిల్లుతున్న పంట నష్టం

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్తి డెల్టా ప్రాంతం. చుట్టూ గోదావరి. ఎటు చూసినా పచ్చని పంట పొలాలతో కనిపించే పచ్చని కోనసీమ నేడు సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తూ ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఏడాదికి మూడు పంటలు పండే పంట భూమి ఎటు చూసినా గోదావరి నీరు పారే జిల్లాలో నానాటికి పంట సాగు విస్తీర్ణం తగ్గడం మేధావులను సైతం కలవరపెడుతోంది. జిల్లాలో మొత్తం 2.74 లక్షలు ఎకరాల విస్తీర్ణంలో రైతులు వివిధ పంటలు పండిస్తున్నారు. ఇందులో ప్రధానంగా 1.57 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా సుమారు1 లక్ష ఎకరాల్లో కొబ్బరి సాగు చేస్తున్నారు. మిగిలిన 17 వేల ఎకరాల్లో అరటి, కోకో, పసుపు, మామిడి, పామాయిల్, జామ, పువ్వులు, కూరగాయలు తదితర పంటలు పండిస్తున్నారు. గతంతో పోల్చుకుంటే 2022 ఖరీఫ్‌లో 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా నేడు 2023 ఖరీఫ్ కి దాదాపు 3వేల ఎకరాల్లో వరి సాగు తగ్గింది.

జిల్లాలో వేలాది ఎకరాల అక్రమ ఆక్వా చెరువు సాగు అవుతున్నాయని దీనివల్ల మూడు పంటలు పండుతున్న పచ్చని పంట పొలాలు నాశనం అవుతున్నాయని జిల్లాలో ఎప్పటినుండో ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఆధ్వర్యంలో ఆందోళనలు సాగుతున్నాయి. అక్రమ ఆక్వా చెరువులు వలన గాలి నీరు వాతావరణం కాలుష్యానికి గురవుతుందని భవిష్యత్తు తరాల పై ఈ ప్రభావం మరింతగా ఉంటుందని మేధావులను సైతం ఆందోళన కలిగించే అంశం. అయితే మరోపక్క కోనసీమ భూభాగంలో 70 శాతం పైగా గ్యాస్ చమురు సంస్థల పైప్ లైన్లు విస్తరించి ఉన్నాయంటే ఆశ్చర్యం కాదు. ఓఎన్‌జిసి గెయిల్ ఆయిల్ కంపెనీలు కోనసీమ నుండి గ్యాస్ ఆయిల్ పెట్రోల్ డీజిల్ లాంటి ముడి సరుకులు తరలించకపోతున్నారని కోనసీమ అభివద్ధికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులను ఇక్కడే ఖర్చు చేయాలని కోనసీమ అభివద్ధి కి ఆయిల్ కంపెనీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని ఎప్పటినుండో ఉద్యమాలు జరుగుతున్నాయి.

జిల్లాలో కొబ్బరి తోటలను ఆక్వా చెరువులు తవ్వుతున్న దృశ్యం

నక్కా రామేశ్వరం వద్ద ఇటీవల తెరుచుకున్న సముద్రపు మొగ

మూసుకుపోతున్న సముద్ర మొగలతోనే సమస్య

జిల్లాలో ప్రతి ఏటా తొలకరి పంటకు కురిసే భారీ వర్షాలకు పంట భూముల్లో నీరు నిలిచిపోవడంతో వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుంది. వర్షం నీరు సముద్రంలోకి వెళ్లే మొగలు మూసుకుపోవడంతోనే ఈ సమస్య వస్తుంది.వేలాది ఎకరాల్లో పంట భూముల నుండి ముంపు నీరు దిగడానికి సముద్రం మొగలు ఎంతో అవసరం ఉంది.సముద్రం మొగలు ఆనుకుని సహజ సిద్ధంగా ఏర్పడిన పర్ర భూములను కొంతమంది యదేచ్చగా కబ్జా చేసి అక్రమ ఆక్వా చెరువులుగా మార్చడంతో మొగలు మూసుకుపోయి ఏట వేలాది ఎకరాల్లో పంట ముంపు బారిన పడి కోనసీమ రైతులు భారీగా నష్టపోతున్నారు.రామేశ్వరం, కూనవరం, మొగల ద్వారా సుమారు 65 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో 45 వేల ఎకరాలు ఆయకట్టు పోను మిగిలిన 20వేల ఎకరాలు ఆక్వా చెరువులుగా మారిపోయాయి. రామేశ్వరం కూనవరం మొగ మూసుకుపోవడంతో ఈ 45 వేల ఎకరాల ఆయకట్టు ముంపు నీరు దిగే మార్గం లేక ఏట రైతులు రూ.60 కోట్ల మేర పంటలు నష్టపోతున్నారని అధికారులు చెబుతున్నారు. కూనవరం, ప్రధాన మురికి కాలువ ద్వారా ఉప్పలగుప్తం కాట్రేనికోన ముమ్మిడివరం అమలాపురం మండలంలోని 35 వేల ఎకరాల్లో ముంపు నీరు దిగాల్సి ఉంది. రామరాజు, ఓల్డ్ సమనస , అయినాపురం, గోరగనమూడి, మీడియం డ్రైన్ నీరు కూడా దీని ద్వారా వస్తుంది .అల్లవరం మండలం రామేశ్వరం వాసాలతిప్ప పంచవటి డ్రైన్ల నుంచి వస్తున్న ముంపు నీరు మొగ మూసుకోవడంతో మురుగనీరు దిగక రైతుల నష్టపోతున్నారు.

గోదావరి సెంట్రల్ డెల్టా లోని వాసాలతిప్ప మేజర్ డ్రైన్, దిగువ కౌశిక మేజర్ డ్రైన్ పంచనది మీడియం డ్రైన్లు బంగాళాఖాతంలో కలిసే ప్రదేశంలో ఉన్న అల్లవరం మండలం నక్కా రామేశ్వరం మొగ తెరుచుకోవడంతో అమలాపురం నియోజక వర్గం లోని అమలాపురం, ఉప్పలగుప్తం, అల్లవరం మండలాల్లోని గ్రామాల పరిధిలో సుమారు 35 వేల ఎకరాల ఆయకట్టుకు ఈ మొగ ప్రతి సంవత్సరం సముద్రపు అలల కారణంగా పూడిపోవడం వలన ముంపు నీరు పంట పొలాలలో నుంచి దిగక పంట నష్టం జరుగుతందని ఉన్నతాధికారులు తెలిపారు.

కౌలు రైతుల సదస్సుకు తరలి రావాలి

సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

కౌలు రైతులందరూ రాష్ట్ర సదస్సుకు తరలి రావాలని సిపిఎం నాయకులు పిలుపు నిచ్చారు. జి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచార జాత పాతఇంజరం నుంచి ప్రారంభించారు. పెదమడి, ఐ. పోలవరం, జి.వేమవరం, గుత్తెనదీవి, ఎదుర్లంక, కొమరగిరి, మురమళ్ళ గ్రామాల్లో ఉన్న కౌలు రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు రైతు భరోసా-పిఎంకిసాన్‌పథకం అమలు చేస్తామని సిఎం జగన్ గొప్పగా ప్రకటించారన్నారు. ఆచరణలో మాత్రం అనేక నిబంధనలు పెట్టి కౌలు రైతులకు మొండి చేయి చూపారని విమర్శించారు. సిపిఎం నాయకులు జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఒసి కౌలు రైతులకు రైతు భరోసా లేదన్నారు. భూయజమాని కింద ఎంత మంది కౌలు రైతులున్నా ఒక్కరికి మాత్రమే సాయం అందుతోందన్నారు. ఈ విషయం పై అమలాపురం నల్ల వంతెన రోడ్డు, షాదీఖానా బిల్డింగ్ వద్ద అక్టోబర్ 11న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య మైన నాయకులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రైతు స్వరాజ్య వేదిక జాతీయ నాయకులు విస్సా కిరణ్ కుమార్, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు తదితరులు హాజ రౌతారని అన్నారు.కౌలు రైతులందరూ ఈ సదస్సుకు హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్క రైతుకు కరపత్రాలు పోస్టర్ల అందించారు. కార్యక్రమంలో పి.బాలయ్య, తాడి శ్రీరామమూర్తి, ముమ్మిడివరపు సుబ్బారావు, పాటి హరి కృష్ణ, తోట సత్యనారాయణ, పేరాబత్తుల వీరబాబు, బొర్రా నరసింహరావు, రాచకొండ చంద్రరావు, పెద్ది రెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు. **కాట్రేనికోన** రాష్ట్రంలోని కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈనెల 11న అమలాపురం నల్ల వంతెన వద్ద గల షాదీఖనా బిల్డింగులో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు ను నిర్వహించనున్నారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కాట్రేనికోన మండలంలోని పల్లంకూరు పంచాయతీ పరిధిలోని బట్టు చెరువు గ్రామంలో జీపు జాతా ద్వారా ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సదస్సుకు మండలం నుండి అధిక సంఖ్యలో కౌలు రైతులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ జాతాలో పాము బాలయ్య, జగడం నాగేశ్వరరావు, విప్పర్తి మోహన్ రావు, విత్తనాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెదమడిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

బుట్టుచెరువుగ్రామంలో జీపుజాతాలో పాల్గొన్న సిఐటియు నేతలు

అల్లం @ కిలో రూ.160

ప్రజాశక్తి-మండపేట

గత కొద్ది నెలల నుంచి అల్లం ధర కిందకు దిగి రావడం లేదు. హోల్ సేల్ మార్కెట్లో కేజీ రూ.120 కాగా రిటైల్ మార్కెట్లో కేజీ రూ.150కి పైగా పలుకుతోంది. ప్రధానంగా ప్రజల అవసరాల మేరకు స్థానికంగా అల్లం అందుబాటులో లేదు. దీంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో అల్లం ధర అధికంగా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. ప్రధాన మార్కెట్లో కేజీ రూ.150 నుంచి రూ.160 పలుకుతుండగా రైతు బజార్లో నిన్నటి వరకు రూ.110 పలికిన అల్లం ధర బుధవారం నుంచి రూ.115 పలుకుతోంది. గతంలో రూ.10కి వ్యాపారులు అల్లం ముక్క పెట్టేవారు. ప్రస్తుతం అల్లం రేటు ఎక్కువగా ఉండటంతో ముక్కలకు మంగళం పలికారు. ఈ నేపథ్యంలో అల్లం ధర పెరగడంతో కొనకుండానే అల్లం ఘాటు వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

అమ్మకానికి సిద్ధంగా ఉన్న అల్లం

నేడు యథావిధిగా స్పందన కార్యక్రమం

ప్రజాశక్తి -అమలాపురం

జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన (జగనన్నకు చెబు దాం) కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ స్పందన హాల్లో ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి సమస్యలను జిల్లా యంత్రాంగం, దష్టికి తీసుకొని వచ్చి తగు పరిష్కార మార్గాలు పొందాలని ఆ ప్రకటనలో అర్జీదారులకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ధనమ్మ అమ్మవారిని దర్శించున్న యాత్రికులు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కేదారలంక శివారు వీధి వారి లంకలో వూడల మర్రి చెట్టు కింద ఉన్న ధనమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు యాత్రికులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించకునేందుకు మండల ప్రజలు గోదావరి పడవ మార్గం ద్వారా వస్తూ ఉంటారు. రాజోలు, అమలాపురం, గన్నవరం, కొత్తపేట రాజమహేంద్రవరం, కాకినాడ తదితర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు బోడిపాలెం వంతెన మీదుగా అమ్మవారి దర్శనానికి వస్తారు. యాత్రికులు ఇక్కడే వంటావార్పు చేసుకుంటారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని కేదారులంక సర్పంచ్ వీధి వెంకట రెడ్డి అన్నారు. యాత్రికుల సౌకర్యార్థం ఇక్కడ అన్ని వసతులను కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు .

వైసిపి అధ్యక్ష పదవికి వేగేశ్న రాజీనామా

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం వైసిపి గ్రామ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు గ్రామానికి చెందిన వేగేశ్న వెంకట కృష్ణంరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్వగృహం వద్ద విలేకరులతో మాట్లాడారు. రాజీనామా విషయాన్ని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు తోపాటు సిఎం జగన్‌కు రాజీనామా పత్రాలు పంపించినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలవల్ల ఈ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజారోగ్యంపై 'రోటరీ' దృష్టి

ప్రజాశక్తి-రాజోలు

రోటరీ నూతన ప్రణాళికలో భాగంగా ప్రజారోగ్యంపై దృష్టి సారించిందని రోటరీ జిల్లా గవర్నర్ రావూరి సుబ్బారావుఅన్నారు. అధికారిక పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన రాజోలు రోటరీ క్లబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతికి, పోలియో నివారణకు రోటరీ క్లబ్ స్థానికంగానూ జాతీయంగానూ అంతర్జాతీయంగానూ చేస్తున్న సేవల గురించి వివరించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. బాలికల వసతి గృహాలు సందర్శించి వారికి దుప్పట్లు, ఇస్త్రీ పెట్టెలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. వీధుల్లో ఉన్న మహిళా బెగ్గర్స్ ను గుర్తించి వారికి తోపుడు బండ్లు, గొడుగులు పంపిణీ చేస్తామని అన్నారు. అనంతరం రాజోలు రోటరీ అధ్యక్షుడు ఏడిద కవీంద్ర మాట్లాడుతూ లక్ష్యాలను సాధించడంలో రాజోలు క్లబ్ గణనీయంగా పనిచేస్తుందని అన్నారు. రాజోలు రోటరీ తరుపున రోటరీ ఫౌండేషన్‌కు 150 డాలర్ల విరాళాన్ని సభ్యులు డిస్ట్రిక్ట్ గవర్నర్‌కు అందించారు. అలాగే రాజోలు డిగ్రీ కాలేజీకి రెండు కంప్యూటర్లను క్లబ్ బహూకరివచారు. మొగలి కుదురు వృద్ధాశ్రమానికి రొటీరియన్ దార్ల పెదబాబు రూ.6 వేల సహాయం అందించగా, సీనియర్ రోటరియన్ డాక్టర్ బసవ వరహాలు వద్ధాశ్రమంలోని వద్ధ మహిళలకు చీరలను, పిల్లలకు నోటు పుస్తకాలు పెన్నులు, వేమన శతక పుస్తకాలు అందించారు. అనంతరం రోటరీ సభ్యులు డిస్టిక్ గవర్నర్ రావూరి సుబ్బారావు ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిట్టినీటి లక్ష్మణరావు, అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్, కిషోర్, రామకృష్ణ, తిరుమలరావు, సోమరాజు, అడబాల నాని, వెంకటరమణ, నామన షణ్ముఖ, మహ్మద్ కిశ్వర్, కసుకుర్తి రామకష్ణ, ఐ.సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రోటరీ జిల్లా గవర్నర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

సాగునీటికి అవరోధం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రధాన పంటకాల వల్ల గుర్రపు డెక్క, తూటి కాడ విపరీతంగా పెరిగిపోవడంతో సాగునీటికి అవరోధం ఏర్పడినట్లు రైతులు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఇంజరం కెనాల్ లో గుర్రపు డెక్క, తూటి కాడ విపరీతంగా పెరిగిపోవడంతో సాగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు దీంతో పంట కాలువలు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. అదేవిధంగా కుడుపూరు వెళ్లే పంట కాలువ మొత్తం చెత్తతో నిండిపోవడంతో అసలు నీరు బయటకు వచ్చే పరిస్థితి కనపడటం లేదు. దీంతో కుడుపూరు, గుడిగళ్ల, పంట పొలాలకు సుమారు 200 ఎకరాలకు సాగునీరు అందక రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రధాన పంట కాలవలను వేసవిలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం సమస్య ఉత్పన్నమైంది. పెరిగిపోయిన గుర్రపు డెక్క తూటి కాడల వల్ల ప్రధాన కాలవలు పిల్ల కాలవలను తలపిస్తూ సాగునీటి ప్రవాహ వేగాన్ని తగ్గించేస్తున్నాయి. దీనితో తొలకరి పండించే రైతులకు ఇంజినీరింగ్ కెనాల్ పై ఆధారపడిన వందల ఎకరాలకు సాగునీరు అందడం లేదు.

ఇంజరం ప్రధాన కాలువలో గుర్రపు డెక్క, తూటి కాడ

చెత్త, గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు

దీనిపై ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా ప్రస్తుతం నీటి ప్రవాహ వేగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టామని, కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం గుర్రపు డెక్క తొలగించేందుకు చర్యలు చేపడతామన్నారు. వీలైనంత త్వరగా కాలువల్లో అవరోధంగా మారిన గుర్రపు డెక్క, తూటికాడను తొలగించాలని సేవల కురుపూరు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. సాగునీరు సక్రమంగా ప్రవహించేలాగా చర్యలు చేపట్టాలని పరిసర ప్రాంతాల్లోని రైతులు కోరుతున్నారు.

కొనసాగిన టిడిపి శ్రేణుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ సిఎం, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగాయి. వివరాలు ఇవి..

మండపేట చంద్రబాబుకు మద్దతుగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరహారదీక్షలు ఆదివారం కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలంతా అష్టకష్టాలు పడుతున్నారన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశారన్నారు.టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ దీక్ష శిబిరంలో టిడిపి నాయకులు పిల్లా తాతాలు, మాజీ ఎంపిటిసి సభ్యుడు రమేష్ రాజు, కోట దుర్గారావు, ఇందుకూరి శ్రీనివాసరాజు, గొర్రెల వీర్రాజు తదితరులు కూర్చున్నారు. పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్, టిడిపి నాయకులు గుండు వీర తాతరాజు తదితరులు సంఘీభావం తెలిపారు. **రామచంద్రపురం** మండలం టిడిపి నాయకులు,కార్యకర్తలు చేస్తున్న రిలే నిరహార దీక్షలు 26వ రోజుకుచేరుకున్నాయి. చంద్రబాబుపై కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించి రిమాండ్ విధించిన నేపథ్యంలో ఆ పార్టీ ఇంచార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మొదట గుజరాత్ లో ఏర్పాటు చేశారని అక్కడ విజయవంతం అయిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా నిబంధనలు అనుసరించి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాదాపు రెండు లక్షల పైన విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చారన్నారు. వారిలో దాదాపు 85 వేల మంది విద్యార్థులు మంచి ఉద్యోగాల్లో సెటిల్ అయ్యారని వారందరూ ఇప్పుడు రోడ్ల మీదకు వచ్చి బాబు కి తమ సంఘీభావం ప్రకటిస్తున్నారని అన్నారు. ఏనాడూ ఒక పెద్ద సంస్థను ఆంధ్రప్రదేశ్ కు తేలేని వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా బాబు ని అరెస్టు చేశారని ఇక ప్రజలు ఇది సహించే పరిస్థితుల్లో లేరని వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లినట్టేనని అన్నారు.ఈకార్యక్రమంలోరామచంద్రపురం రూరల్ మండలపార్టీ నాయకులు, వీరితో పాటు పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, క్లస్టర్ , యూనిట్ ఇన్ ఛార్జ్ , బూత్ ఇన్ ఛార్జ్‌లు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో టిడిపి నాయకుల రిలే నిరాహార దీక్షలు

సినీ గేయ రచయిత శ్రీనివాస్ సూర్యకు సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

వర్ధమాన సినీ గేయ రచయిత అమలాపురం మండలం కామనగరువు గ్రామానికి చెందిన శ్రీనివాస్ సూర్య తాజాగా సాహిత్యం అందించిన మిస్టరీ, ఒక్కడే 1 చిత్రాలు ఈ దసరాకి విడుదలకానున్నాయి.ఈ నేపథ్యంలో కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షులు గనిశెట్టి రమణ్ లాల్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ సూర్యని ఆదివారం అమలాపురం లో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమణ్ లాల్ మాట్లాడుతూ శ్రీనివాస్ సూర్య సినీ గేయ రచయితగా రాణించడం సంతోషకరమని అన్నారు.అంతేకాకుండా నటుడిగా కూడా చిన్న చిన్న పాత్రలతో తనలోని ప్రతిభను చాటుకుంటున్నారనీ, ఇటీవలే శ్రీనివాస్ సూర్య రాసిన పాటలను జేడీ లక్ష్మీనారాయణ, చంద్రబోస్ వంటి వారు మెచ్చుకోవడం ఆనందించ తగ్గ విషయమన్నారు. ఆయన మరిన్ని చిత్రాలకు గేయాలు సమకూర్చి ఉత్తమ గేయ రచయితగా చిత్రపరిశ్రమలోమ రాణించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.కార్యక్రమంలో కుమార్, భద్రాజీ, ఎరుబండి చంటి, దుర్గారావు, ఆదుర్తి శ్రీనివాస్, నాయుడు, వెంకీ, దాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ సూర్యను సన్మానిస్తున్న రమణ లాల్

ఆర్‌పిఐని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

భారత రిపబ్లికన్ పార్టీ మండల సమావేశం టి కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సీతమ్మ చెరువు గ్రామంలోఆదివారం జిల్లా అధ్యక్షులు గిడ్డి జ్ఞాన ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ భారత రిపబ్లికన్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టిలపై జరుగుతున్న దాడులు, అక్రమ కేసులు బనాయించడం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సొంత స్థలాల్లో గృహ నిర్మాణానికి రూ.అయిదు లక్షలు కేటాయించాలని, జగనన్న ఇల్లు కాలనీల్లో ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు ప్రభుత్వం గృహాలు నిర్మించి ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో ఐ.పోలవరం మండల భారత రిపబ్లిక్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చీకురుమిల్లి శ్రీనివాస్, పాము అంబేద్కర్, నియోజకవర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి, పండు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామికి వెండి ఆభరణాల బహూకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పన్నపల్లి బాలబాలాజీ స్వామికి దాతలు వెండి ఆభరణాలు బహూకరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో యజ్ఞ బ్రహ్మగా స్వామి వారి కల్యాణం జరిపించు చల్మచర్ల వేణుగోపాలచార్యులుదంపతులు, వారి కుటుంబ సభ్యులు వెండితో 54 సాలిగ్రామాలతో (సుమారుగా రూ.1, 40,000తో) దావళం (మాల) తయారు చేసి ఆదివారం స్వామివారికి అలంకరణ చేయించారు. వారిచే ఆలయ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనం అందజేశారు. కార్య నిర్వహణ అధికారి గ్రంధి మాధవి, ఆలయ ఛైర్మన్ సిహెచ్. రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, కొమ్ముల సూరిబాబు, గూటం శ్రీనివాస్, మద్దాలి తిరుమల సింగరాచార్యులు, బత్తుల విజయ గంగా రత్నం లు స్వామి వారి చిత్రపటము మరియు లడ్డు ప్రసాదములు దాతలకు ఇచ్చి సత్కరించారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తెలిపారు.

దాత దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకన్న ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి దాత విరాళం అందజేశారు. ఆదివారం రావులపాలెం మండలం ఉబలంక గ్రామానికి చెందిన మేడపాటి రామ లింగేశ్వర భీమా రెడ్డి భవాని దంపతులు రూ.1 లక్ష విరాళాన్ని చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు,ఇఒ సత్యనారాయణ రాజులకు అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటాన్ని ఇచ్చి కతజ్ఞతలు తెలియజేశారు.

నేతాజీ విద్యార్థిని కీర్తికి అభినందన సత్కారం

'నవోదయ'కు నేతాజీ స్కూల్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-ఆలమూరు

జవహర్ నవోదయకు చెముడులంక నేతాజీ(ఇఎమ్) స్కూల్ విద్యార్థిని కర్ర కీర్తి శ్రీవల్లి దేవి ఎంపికయినట్లు నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ యెరుబండి శ్రీనివాసు తెలిపారు. ఆ విద్యార్థినికి ఆదివారం స్కూల్ వద్ద అభినందన సభ నిర్వహించారు. కీర్తి శ్రీవల్లి దేవి ఎల్‌కేజీ నుంచి నేతాజీ స్కూల్ లోనే విద్యను అభ్యసిస్తు ఈ ఘనత సాధించడంతో పలువురు అభినందనలు తెలిపారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు అర్థమెటిక్, రీజనింగ్ ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చినందున తను జవహర్ నవోదయలో ఉతీర్ణురాలు అయినట్లు విద్యార్థిని కీర్తి తెలిపింది. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సత్యనారాయణ, పాఠశాల ఇంచార్జి పద్మావతి, ప్రిన్సిపాల్ సునంద, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-మండపేట

పాలతోడుకు చెందిన ఫెర్టిలైజర్ దుకాణ యజమాని పిల్లా శ్రీనివాస్ సీతా పద్మావతి దంపతుల కుమారుడు తేజ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మయూరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్య క్రమంలో పిల్లా తాతాలు, పిల్లా సత్యా నందం, అన్నందేవుల సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'

నేరాలు ఘోరాలు

కోడి పందేలపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెదుళ్ళకుంటలో నిర్వహిస్తున్న కోడిపందాలపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రెండు కోడి పుంజులను, రూ.10,300లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందాలు, పేకాట, జూదం వంటి అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.

పురుగుల మందు తాగిన మహిళ మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

భర్త మందలించాడని మనస్థాపం చెంది పురుగుల మందు తాగిన మహిళ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల వివరాలు ప్రకారం.. పేరవరం గ్రామానికి చెందిన సలాది బేబీ పార్వతి(27) ఇటీవల కాలంలో భార్యాభర్తలు ఇరువురికి చిన్న చిన్న మనస్పర్ధలు రావడంతో మనస్థాపాన్ని గురై ఈనెల 6వ తేదీన పురుగుల మందు తాగింది. వాంతులు చేసుకోవడంతో. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందింది. దీనిపై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - అమలాపురం

యానాంకు చెందిన బొడ్డు కామేశ్వర రావు అనే వ్యక్తి ఆదివారం యానం నుంచి మద్యాన్ని తరలిస్తుండగా సెబ్ ఎస్ఐ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతని నుంచి 160 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రెడ్డి తెలిపారు.

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని కోనవపేట శివారులో సారా బట్టీలపై కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు. సారా తయారీదారుడు పరారయ్యాడని, అతనిపై కేసు నమోదు చేసి నిందితుడు కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బహుజన సమాజ్ పార్టీతోనే రాజ్యాధికారం సాధ్యం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ప్రతి ఒక్కరికీ రాజ్యాధికారం బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ జిల్లా నాయకులు సాకా రాజారావు అన్నారు ఆయన ఆదివారం వెలిచేరులో బాలయోగి కాలనీలో జైభీమ్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య అధ్యక్షతన సమావేశం జరిగింది జిల్లా నాయకులు రాజారావు మాట్లాడుతూ ఓటు హక్కు గురించి, రాజ్యాధికారం గురించి,ఓటు శాతం గురించి తెలియజేశారు.. వెలిచేరు ప్రజలు మనకు రాజ్యాధికారం కావాలి అనే ఆలోచనతో బహుజన పార్టీలో30 మంది చేరారు ఇసుకపాటి సర్వేశ్వరరావు, అంబటి విజయకుమార్, టి.సత్యనారాయణ, బొంత వెంకట్రావు, సాలి శ్రీను, గౌసంగి నరేష్, టి.బాలాజీ, ఇసుకపాటి మహేష్, సాలి బాలాజీ తదితరులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరిన బహుజన రాజ్యాధికారం కోసం ప్రయత్నాలు చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామ పెద్దలు,మహిళలు, యువత పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

క్రియేటివ్ ఆర్ట్స్-అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నిర్వాహణ లో సంస్కార భారతి ఆధ్వర్యంలో వందే వేద భారతం రాష్ట్ర స్థాయి చిత్రకళా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదాన సభ సంస్కార భారతి జిల్లా అధ్యక్షుడు ఆకొండి పవన్ కుమార్ అధ్యక్షతన ఆదివారం స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సమనస బ్రాంచి లో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ చిత్రకారుడు, ఏలూరు కు చెందిన చిత్రాలయ అధినేత ఎమ్.రాంబాబును క్రియేటివ్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు అంజి ఆకొండి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన విజేతలైన చిత్రకారులకు ముఖ్య అతిథులచే బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎన్.మను విహార్, వివి వి.సుబ్రహ్మణ్యం, యు. ఆశీర్వాదమ్, కార్టూనిస్ట్ మాడా రాము తదితరులు పాల్గొన్నారు.

చల్లమ్మ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి-మామిడికుదురు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామాయణం చల్లమ్మ దంపతులకు గోగనమఠం యుపి స్కూల్ నందు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. హెచ్ఎమ్. బావి సెట్టి నాగశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఎంపిపి కుసుమ వనజకుమారి, జెడ్‌పిటిసి సభ్యుడు కె.అంజిబాబు, సర్పంచ్ అల్లు విజయలక్ష్మి, వైస్ ఎంపిపి భూపతిరాజు లక్ష్మీ సుబ్రహ్మణ్యం, పి. ఎసిఎస్ ఛైర్మన్ సాగి పిఆర్‌విఎస్ఎస్.నర్సింహవర్మ, భూపతిరాజు సత్తిబాబు రాజు, ఎమ్ఇఒ-1 లక్ష్మీనారాయణ, ఎమ్ఇఒ-2. మోకా వెంకన్నబాబు, పిఎమ్‌సి ఛైర్మన్ వి. సూరిబాబు, మగటపల్లి హైస్కూల్ హెచ్ఎమ్ కె. హనుమంతరావు, లూటుకురు హెచ్ఎమ్ జి.నాగ ప్రసాద్ తదితరులు పాలుగున్నారు.

రోగులకు మెరుగైన వైద్యమందేలా ఒపి

ఐసిడిఎస్ పీడీ జివి.సత్యవాణి

ప్రజాశక్తి-అమలాపురం

అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో స్త్రీ, శిశు సంక్షేమానికి ప్రత్యేక కృషి జరుపుతున్నామని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన పౌష్టికాహారం అందించి, వారిని ఆరోగ్యంగా ఉంచాలన్నదే ప్రభుత్వ ఆశయమని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జివి.సత్యవాణి తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కోడిగుడ్లు, పాలు వంటి పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందిస్తున్నామన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారు.

జిల్లాలో ఎన్ని కేంద్రాలున్నాయి.

జిల్లాలో 7 ప్రాజెక్టుల పరిధిలో 1,726 మెయిన్, మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. వీటిలో 70 శాతం సొంత భవనాలుండగా మిగిలినవి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిలో 14,814 మంది పిల్లలు, 9,293 మంది గర్భిణులు, 8,538 మంది బాలింతలు ఉన్నారు.

కేంద్రాల్లో అందిస్తున్న సేవలు ఏమిటి.

గర్భిణులు, బాలింతలకు వేరుశనగ అచ్చులు, రాగి పిండి, బెల్లం తదితర వస్తువులను పంపిణీ చేస్తున్నాం. కేంద్రంలో నమోదైన ఏడు నెలల నుంచి మూడేళ్ల లోపు చిన్నారులకు బాలామతం అందిస్తున్నాం. గర్భిణులకు సీమంతాలు నిర్వహించడం, పిల్లలకు అన్నప్రాసక చేయించడం, పోషణ వేడుకలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసాం. లబ్ధిదారులు, చిన్నారులు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేద్రాలకు వచ్చి పోషకాహారాన్ని తీసుకోవాలని చైతన్యం చేయడమే వీటి ముఖ్య ఉద్దేశ్యం.

ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారు.

జిల్లాలో వర్కర్ పోస్టులు, మినీ అంగన్వాడీ పోస్టులు ఖాళీలుండగా వాటి భర్తీకి ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. జిల్లాల విభజన తర్వాత సూపర్‌వైజర్ల కొరత వల్ల పర్యవేక్షణకు కొంత ఇబ్బంది ఉంది. పర్యవేక్షణలో సమస్యలు లేకుండా ఉన్న వారికే ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించాం. వారు తమకు నిర్దేశించిన స్థాయిలో ఈ కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షణను సమర్థంగా కొనసాగించేలా ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నాం.

కేంద్రాల తనిఖీలు ఎలా జరుగుతున్నాయి.

అన్ని ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు విస్తతంగా తనిఖీలు చేస్తున్నాం. సరుకులు, లబ్ధిదారుల వివరాలు యాప్‌లో నమోదు చేయాలి. సరుకు నాణ్యత విషయంలో రాజీ పడడం లేదు. సమయపాలన పాటించడం లేదు, మా దృష్టికి వచ్చిన చోట అవగాహన కల్పిస్తున్నాం. నెలనెలా నిర్వహించే సమావేశంలోనూ హెచ్చరిస్తున్నాం. పిల్లల గ్రోత్ పెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

అర్హులందరికీ లబ్ధి చేకూర్చేలా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీకి వెళ్లినప్పుడు ఆ కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులను విచారిస్తున్నాం. ఎవరికైనా అందలేదని తెలిస్తే తగిన చర్యలు తీసుకుంటాం. చాలా చోట్ల పౌష్టికాహారాన్ని ఇంటికి ఇవ్వాలని అడుగుతున్నారు. ఇది సరైంది కాదు. లబ్ధిదారులు కూడా సహకరించాలి. అర్హులందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటున్నాం. పిల్లలు, బాలింతలు, గర్భిణీల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాం.

చిన్నారుల విద్యాభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం మాత్రమే పెడతారన్న భావనలో తల్లిదండ్రులు ఉన్నారు. దీంతో వారు పిల్లలను ఆ సమయానికి పంపడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. అక్కడ పూర్వ ప్రాథమిక విద్యాబోధన ఉందనే విషయాన్ని వారు గుర్తించేలా మా కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో ప్రచారం చేయిస్తున్నాం. దీని ద్వారా పిల్లల హాజరును పెంచడానికి చర్యలు చేపడతాం. ఆట, పాటలతో ఒత్తిడి లేకుండా పాఠాలు చెప్తూ వారిలో శారీరక, మానసిక అభివృద్ధికి వారికి తగిన జ్ఞానాన్ని పెంపొందిస్తున్నాం.

అద్దె కేంద్రాల్లో సౌకర్యాలు ఎలా ఉంటున్నాయి.

అద్దె భవనాలకు ఇచ్చే అద్దె కూడా పెరిగింది. వాటిలో సౌకర్యాలు మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నాం. వాటిలో తప్పకుండా విద్యుత్, నీరు, మరుగుదొడ్ల సదుపాయం ఉండాలి. అవి లేని భవనాలు ఉంటే వాటిని మార్చుకునేలా కూడా ఆ కేంద్రాల కార్యకర్తలకు సూచిస్తాం.

బాధిత కుటుంబానికి రూ.3 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్

ప్రజాశక్తి - చాగల్లు

మీనానగరం గ్రామం పాతపేటకు చెందిన కొక్కిరిపాటి రాజేష్ తండ్రి భాస్కరరావుకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.3 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను హోంమంత్రి తానేటి వనిత అందజేశారు. బాధితుడు రాజేష్ తన రెండు తుంట్లు సరిగా పనిచేయక పోవడంతో నడవలేని స్థితిలో గత ఆరేళ్లగా బాధపడుతున్నాడు.

ఆయన భాస్కరరావు కొడుకు దీనస్థితిని హోంమంత్రి తానేటి వనిత దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.3లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను అందించి అండగా నిలిచారు. ఈ సాయంతో రాజేష్ మెరుగైన ఆరోగ్యంతో మంచి జీవ నాన్ని పొందాలని హోంమంత్రి ఆకాంక్షించారు. పంగిడిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ ధృవపత్రాన్ని తండ్రి భాస్కర్ రావుకు అందించారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కొవ్వూరు

అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తానేటి వనిత అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని మండలంలోని ఐ పంగిడిలో ఆదివారం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు.

గత ప్రభుత్వాలకు, జగనన్న ప్రభుత్వానికీ తేడాను గమనించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో 99 శాతం పథకాలను మహిళల పేరుతోనే అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కళా రంగానికి ఆచారి సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

దివంగత శృంగారం వెంకట అప్పలాచార్యర్ కళా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. ఆదివారం ద్రాక్షారామంలో ఏర్పాటు చేసిన ద్రాక్షారామంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు ప్రసంగించారు. ద్రాక్షారామ నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో పైడా అన్న సత్రం నాటక కళా పరిషత్ అధ్యక్షులు నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు. మయూర నాటక కళా పరిషత్ అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి, చింతపల్లి వీరభద్రరావు, మేడిశెట్టి సదాశివదాస్, కోటిపల్లి అబ్బు, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు నరాల రాధాకృష్ణ ముఖ్య అతిథిలుగా పాల్గొని ఆచారి కళలకు కళాకారులకు

సంతాప సభలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

అదేవిధంగా పత్రికా రంగానికి చేసిన సేవలు గురించి ప్రసంగించారు. తొలుత డా. స్టాలిన్ ఆచారి చిత్రపటానికి, జిల్లా ప్రజా పరిషత్ వైస్ ఛైర్మన్ చింతపల్లి వీరభద్రరావు పెమ్మిరెడ్డి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సినీ నటి, పరిషత్ కార్యదర్శి వై.సరోజ, ఉపాధ్యక్షులు వై. కొండ, కోశాధికారి వేమవరపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా జిల్లా స్థాయి స్పందన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కలెక్టరేట్‌లో యథావిధిగా అక్టోబర్ 9న సోమవారం జిల్లా స్థాయి స్పందన నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదేవిధంగా డివిజన్, మునిసిపల్, మండల, గ్రామ వార్డు సచివాలయం పరిధిలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తూన్నందున అక్కడ అర్జీలను ఇవ్వాలని కలెక్టర్ కోరారు.

గొల్లవిల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారిని ఆనుకుని హై టెన్షన్ విద్యుత్ స్తంభాలుపై పాదులు

విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న పాదులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు తీగలకు పాదులు అల్లుకుని స్తంభాల పైకి విద్యుత్ తీగలపైకి ఎగబాకాయి. దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఏదో ఒకచోట ఈ దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రధాన రహదారుల వెంబడి హై టెన్షన్ విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న పాదుల దృశ్యాలు కనిపిస్తున్నా కనీసం విద్యుత్ శాఖ అధికారులు కాని ప్రజా ప్రతినిధులు కాని పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు విమర్శిస్తున్నారు.

వర్షాకాలంలో పశువులు, చిన్నపిల్లలు పొరపాటున విద్యుత్ స్తంభాలకు పాదులకు తగిలితే విద్యుత్ షాక్ కు గురయ్యే ప్రమాదం ఉందని భయపడుతున్నారు. ఇలా స్తంభాలకు తీగలకు పాదుల వేలాడుతూ తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నా పట్టించుకోవడం లేదని విద్యుత్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గాలి, వర్షం వస్తే ఈ సమస్యల వల్ల గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పైగా ట్రీ కటింగ్ అంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారికంగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేస్తున్న విద్యుత్ శాఖకు ఇవి కనిపించడం లేదా అని మండిపడుతున్నారు. ఇటువంటి సమస్యల వల్ల విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం ఏర్పడిన తర్వాత గంటల తరబడి విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మత్తులు చేసి వినియోగదారులను ఇబ్బందులకు గురి చేయడం కంటే ముందుగానే వీటిని గుర్తించి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

యానాం వార్తలు

రమాబాయి నగర్‌లో అన్నదానం

ప్రజాశక్తి - యానాం

యానాం మెట్టకూరు రామభాయ్ నగర్‌లో గణపతి నవరాత్రులు ముగింపు సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు సతీమణి ఉదయలక్ష్మి పాల్గొని ఈ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యానాం ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లాడి సామ్యూల్, గుత్తుల రామారావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నూతన కార్యవర్గ సభ్యులు ముఖ్య ఆతిథులను సత్కరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులందరికీ అందచేశారు.

అలజడి సృష్టించిన ఆంబోతులు

ప్రజాశక్తి - యానాం

యానాంలో శ్రీ పద్మ సినిమా థియేటర్ ఎదురుగా ఆదివారం సాయంత్రం రెండు ఆంబోతులు అలజడి సృష్టించాయి. ఒకదానిపై ఒకటి దాడి చేసుకునే క్రమంలో ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి ఆంబోతులను రోడ్ల మీదకు రాకుండా అరికట్టాలని వాహనాదారులు కోరుతున్నారు.

అంజమ్మ పార్థివ దేహాన్ని అంత్యక్రియలకు తరలిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ తదితరులు

మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్ఐ

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పోలీసులు అంటే కేవలం కఠినమైన వారుగా మాత్రమే సమాజంలో ప్రజలు భావిస్తూ ఉంటారు. అయితే అది తప్పని సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ నిరూపించారు. ఏ ఆధారమూ లేకుండా భిక్షాటన చేసుకుంటూ అనారోగ్యానికి గురై మతి చెందిన ఆవుల అంజమ్మ (38) పార్థివదేహం పట్ల ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు మానవత్వాన్ని చాటిచెప్పారు. ఆమె మృతదేహానికి అంత్యక్రియలను సొంత ఖర్చులతో చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి. సామర్లకోటలోని భీమేశ్వర ఆలయం, రైల్వే స్టేషన్, తదితర ప్రాంతాల్లో అంజమ్మ, ఆమె భర్త ఆవుల పాలయ్యలు భిక్షాటన చేసుకుంటూ జీవనాన్ని కొనసాగించేవారు. అయితే ఇటీవల అంజమ్మకు ఒక బిడ్డ జన్మించి మృతి చెందింది. తదుపరి ఆమె అనారోగ్యానికి గురైంది. ఆమె వైద్యానికి ఎలాంటి సహకారం అందకపోవడంతో ఆమె ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం ఉదయం రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెందింది. భర్త ఏమీ చేయలేని స్థితిలో ఉండగా సాయంత్రం వరకు మృతదేహం అలానే ఉండిపోవడంతో స్థానికులు సమాచారంతో ట్రాఫిక్ ఎస్ఐ గరగరావు మానవతాదృక్పథంతో మృతదేహానికి సొంత ఖర్చులతో అంత్యక్రియలు జరిపించారు. కేవలం శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మాత్రమే పరిమితం కాకుండా ఇలా సమాజ సేవలోనూ పోలీస్ సిబ్బంది ముందుండటాన్ని పలువురు అభినందించారు.

సాటిలైట్ సిటి విద్యార్థులకు ఇస్రో ఆహ్వానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల భాగంగా ఇస్రో నిర్వహించిన కార్యక్రమంలో శాటిలైట్ సిటీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి ఇస్రో శాస్త్రవేత్తల మన్ననలు పొందారు. సైన్స్ ప్రాజెక్ట్ పోటీల్లో సాటిలైట్ సిటీ విద్యార్థులు ప్రదర్శించిన చంద్రయాన్ 3 ప్రాజెక్ట్ బహుమతి పొందింది. ఇస్రో జనరల్ మేనేజర్ సైంటిస్ట్ విజయ్ కుమార్ విద్యార్థులను పరీక్షించి వారి ప్రాజెక్టులను విశ్లేషించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. ప్రాజెక్టు రూపకల్పనలో విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. ఇస్రో డిప్యూటీ డైరెక్టర్ సునీల్ కుమార్ విద్యార్థులను అభినందించి మెమెంటో సర్టిఫికెట్ అందజేశారు. ఈ విద్యార్థులు ఇస్రోను ఎప్పుడైనా సందర్శించవచ్చని వారికి అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రోత్సహించిన సర్వేశ్వరరావు, రాజారావు, ఉపాధ్యాయిని మేకా సుసత్య రేఖ, సాటిలైట్ సిటీ ప్రధానోపాధ్యాయిని

విద్యార్థులకు మెమెంటోలు అందజేసిన దృశ్యం

బి.రాజరాజేశ్వరిని అభినందించారు. శాటిలైట్ సిటీ హైస్కూల్ విద్యార్థులను జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.అబ్రహాం, రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఈరంకి నారాయణ, రూరల్ ఎంఇఒ అయ్యంకి దుర్గా తులసీదాస్ అభినందించారు.

ఎస్‌కెవిటి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అంతరిక్ష వారోత్సవాల్లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని ఇస్రో మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని పాఠశాల హెచ్ఎం ఎంవిఎం.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ పోటీల్లో పదో తరగతి విద్యార్థి నూలు హేమంత్ కుమార్ ప్రథమ బహుమతి, 9వ తరగతి విద్యార్థిని కెవి కావ్యశ్రీ తతీయ బహుమతి, క్విజ్ పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని కావ్య అమత తతీయ బహుమతిని పొందినట్లు ఆయన తెలిపారు. విజేతలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందచేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన డ్రాయింగ్ ఉపాధ్యాయులు డాక్టర్

విద్యార్థిన్ని అభినందిస్తున్న అర్బన్ రేంజ్ డిఐ దిలీప్‌కుమార్ తదితరులు

పుప్పాల బాపిరాజుని డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఇవివిఎస్ఎన్.నారాయణ, అర్బన్ రేంజ్ డిఐ బి.దిలీప్ కుమార్, రూరల్ ఎంఇఒ అయ్యంకి దుర్గా తులసీదాస్ అభినందించారు.

ఇస్రో ఉద్యోగాల కోసం కెరీర్ గైడెన్స్ ఉండాలి

-పాఠ్యాంశాల్లో అంతరిక్ష విజ్ఞానం చేర్చాలి

-ఘనంగా ముగిసిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇస్రో ఉద్యోగాల్లో చేరడానికి అనువుగా కెరీర్ గైడెన్స్ రూపొందించడంతోపాటు అంతరిక్ష విజ్ఞానం గురించి విస్తృతంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్ అభిప్రాయపడ్డారు. ఆ దిశగా ఇస్రో కృషి చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఆదివారం

నృత్యప్రదర్శన

సాయంత్రంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకల్లో తేజ్ భరత్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో సౌకర్యవంతమైన జీవనం సాగిస్తున్నామంటే అందుకు ఇస్రో పరిశోధనలు, ప్రయోగాలు కారణమన్నారు. ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్, టివి, జాతీయ విపత్తుల గురించి ముందుగా తెలుసుకోవడం వంటివన్నీ ఇస్రో పరిశోధనల ఫలితమేనని వివరించారు. అంతరిక్షంలో అగ్రగామిగా ఉంటేనే భవిష్యత్తులో సూపర్ పవర్‌గా ఎదగవచ్చని తెలిపారు. అందుకే చైనా, రష్యా, అమెరికా వంటి దేశాలతో ఇస్రో పోటీ పడుతోందన్నారు. రాజమహేంద్రవరంలో అంతరిక్ష వారోత్సవాలు విజవంతం చేయడంలో కృషి చేసిన అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఎస్‌పి జగదీశ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని, చంద్రయాన్, ఆదిత్య ఎల్1 వంటి ప్రయోగాలతో ఇస్రో అద్భుత విజయాలను నమోదు చేసిందన్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను రాజమహేంద్రవరంలో నిర్వహించి స్కూల్ విద్యార్థులను ఆహ్వానించి అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. శ్రీహరికోట షార్ డిప్యూటీ డైరెక్టర్ పి.సునీల్ మాట్లాడుతూ గడిచిన 60 ఏళ్లలో ఎన్నోప్రయోగాలు చేసి విజయాలను నమోదు చేసున్న ఇస్రో భవిష్యత్తులో హ్యూమన్ మిషన్, గగన్ యాన్, చంద్రయాన్ 4, 5, 6 వంటివి ప్రయోగించాల్సి ఉందని, అందుకే భవిష్యత్ తరాలకు అంతరిక్ష విజ్ఞానాన్ని చేరువ చేస్తున్నామన్నారు. కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆర్జేడీ సిహెచ్.కృష్ణ మాట్లాడుతూ ఇస్రో సాధిస్తున్న

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

విజయాలను వివరిస్తూ భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు నమోదు చేసుకోవాలన్నారు. శ్రీహరికోట షార్ ఎల్ఎస్ఎస్ఎఫ్ జనరల్ మేనేజర్, ఉత్సవాల ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ఎన్. విజయకుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ, ఈ మూడు రోజుల్లో దాదాపు 25 వేలమందికి పైగా విద్యార్థులు సందర్శించారని చెప్పారు. స్పేస్ వాక్ మొదలుకుని ఉత్సవాల నిర్వహణకు సహకరించిన ప్రతిఒక్కరికీ అయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ నారాయణ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్ కుమార్, రాజమహేంద్రి విద్యా సంస్థల అధినేత టికె విశ్వేశ్వర రెడ్డి, ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత బాలాత్రిపుర సుందరి, అక్షర శ్రీ స్కూల్ డైరెక్టర్ టి నాగరత్నం, ప్రయివేట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం

I.A.No. 114/2021 in **O.S.No. 56/2018**

Between:
Nekkanti Veerraju
...Petitioner/Plaintiff
AND
Katta Raghu Prasad and Others
...Respondents

12. Katta Anuradha, W/o. late Raghu Prasad, Hindu, aged 59 years, House wife, D.No. 75-7-7, Round Park, Prakash Nagar, Rajamahendravaram.
...12th Respondent/ Defendant

పై నంబరు పిటిషన్‌లో 12వ రెస్పాండెంటు/ డిఫెండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-10-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 08-10-23
ఎం.నవీన్‌కుమార్
అడ్వకేట్, రాజమండ్రి
సెల్: 98484 13708

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No. 816/2020

Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, R.A.S.M.E.C.C. & S.A.R.C., దానవాయిపేట, రాజమండ్రి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్, S.A.R.C. Wing.,
...వాది
మరియు
గాదె వీరవెంకట రామసూర్య ప్రభుకృష్ణ ప్రసాద్, తండ్రి: వీర సుబ్రహ్మణ్యం, హిందువు, వయస్సు 36, బిజినెస్, R/o. డో.నెం. 3-2/143, స్పిన్నింగ్ మిల్సు కాలనీ, నెం.2, లాలాచెరువు, రాజమహేంద్రవరం.
...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **13-10-2023 సం॥రం తేదీన వాయిదా వేసినారు. సదరు తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి పై దావాలో మీ ఆక్షేపణలను ఉన్నచో తెలుపు కొనవలెను.** లేని ఎడల సదరు దావా మీ పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.వి.ఎస్.నారాయణస్వామి
రాజమండ్రి, 08-10-23.
కె.ఇందిర, అడ్వకేట్స్, రాజమండ్రి.